జిల్లా కోర్టు న్యాయవాదుల విధుల బహిష్కరణ

- న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దాడులపై సీఎం స్పందించాలి
- బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్

రాంనగర్, ఆగస్టు 19: కూకట్‌పల్లి కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న పి. సంతోష్ ఇంట్లోకి బోరబండ పోలీస్‌లు దౌర్జన్యంగా చొరబడి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర అడ్వకేట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కోర్టు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. కోర్టు ఎదుట ప్లకార్డ్స్ ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, న్యాయవాదిపై దౌర్జన్యానికి పాల్పడ్డ ఇన్‌స్పెక్టర్ జమాల్, పోలీస్ సిబ్బందిపై తక్షణమే కేసులు నమోదు చేసి వారిని విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి కొంతమంది పోలీసుల వైఖరి మొత్తం వ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా ఉందని, ఇటీవల న్యాయవాదులపై జరుగుతున్న దాడి ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులను స్తంభింపజేసి విధులు బహిష్కరించి దీక్షలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు బెజ్జంకి శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, కొండ్ర లక్ష్మణ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కటకం శ్రవణ్ కుమార్, దాసరి రామ్ రెడ్డి, గుడిపాటి సత్యం రెడ్డి, కట్ట రమేశ్, వీరసుందర్ మల్యాల ప్రతాప్, దామోదర్ రెడ్డి, బలరాం, సర్దార్ గురుబీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నూలు పౌర్ణమి

చొప్పదండి పట్టణంలో శ్రీభక్త మార్కండేయ దేవాలయంలో సామూహిక యజ్ఞోపవిత ధారణలో పాల్గొన్న పద్మశాలీలు

కమాన్‌చౌరస్తా/ చొప్పదండి/ మానకొండూర్ రూరల్, ఆగస్టు 19 : జిల్లా వ్యాప్తంగా నూలు పౌర్ణమి పర్వదినాన్ని పద్మశాలీలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని మానేరునదీ తీరం, దేవుళ్లపురిలో గల శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నూతన యజ్ఞోపవీత ధారణ చేశారు. కార్యక్రమంలో ఆలయ సంక్షేమ ట్రస్టు అధ్యక్షుడు చిలుక నరసప్ప, డి. తిరుపతి, జె. కేదార్, ఆర్. శ్రీనివాస్, వి. లక్ష్మణ్, పద్మశాలీ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

చొప్పదండి పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ఆలయ చైర్మన్ ఇప్పనపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పద్మశాలీ కులస్తులు గాయత్రీ జపం చేస్తూ సామూహిక యజ్ఞోపవిత ధారణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దండే రాజయ్య, మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడు భోగ హరికిషన్, ఎనగందుల మల్లేశం, సిరిపురం మల్లేశం, జక్కని మల్లేశం, అడిగొప్పుల రాజేశం, సిరిపురం ఆంజనేయులు, కళ్యాణపు శ్రీనివాస్, పద్మశాలీ కులస్తులు పాల్గొన్నారు.

మానకొండూర్ మండలం అన్నారం, చెంజర్ల గ్రామాల్లో పద్మశాలీ కులస్తులు మగ్గంపై నూలు వడుకుతూ ఊరేగింపు నిర్వహించారు. పద్మశాలీ కుల పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

యువత లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలి



జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరిలో మాట్లాడుతున్న బీఎన్ రావు

కొత్తపల్లి, ఆగస్టు 19: కరీంనగర్‌కు చెందిన సీనియర్ వైద్య నిపుణుడు డాక్టర్ బీఎన్ రావు సోమవారం జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీని సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యం ఏర్పరచుకోవాలని సూచించారు. దానిని చేరుకునే వరకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఎదుర్కొని ధైర్యంతో ముందుకు సాగి విజయం సాధించాలని ఉద్బోధించారు. అనంతరం లైబ్రరీకి విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను వితరణ చేశారు. వైద్యులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

దుర్గాభవానీ ఆలయంలో చండీహోమం

కరీంనగర్ రూరల్, ఆగస్టు 19: నగునూర్‌లోని దుర్గాభవానీ ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోమవారం వేద పండితుడు, ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో చండీహోమం, సహస్ర దీపారాధన చేశారు. ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

WANTED

jobs Apply Now!

★కరీంనగర్ జిల్లా సిర్పూర్‌లో పని చేయడానికి Ex Service Men సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 22,000/- నుండి 35,000/- వరకు, వయస్సు: 50 సం॥లోపు. Trained సెక్యూరిటీ సిబ్బంది కావలెను. నెలకు జీతం: 19,000/- నుండి 26,000/- వరకు, అర్హత: 10వ తరగతి నుండి డిగ్రీ వరకు. బ్యాచిలర్ వసతి కలదు. వయస్సు: 20-40 సం॥లోపు. ESI, PF కలదు. హైదరాబాద్‌లో పని చేయడానికి ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. జీతం: 25,000/- + పెట్రోల్. సెల్ నెం: 8341038715 / 9848328701 / 8919606707.
NT-98210

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

CHANGE OF NAME

★I, PEDDIREDDY SUNITHA, R/1-100/1, Kummaripalli, Raikal Mandal, Jagityal Dist., TS. Henceforth shall be known as ADLA LAVANYA, W/o. Adla Suresh.
NT-326237

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఆనందోత్సాహాలతో రక్షాబంధన్

- ప్రజాప్రతినిధులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన నాయకురాళ్లు
- కిటకిటలాడిన దుకాణాలు

కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు రాఖీ కడుతున్న అక్కలు పుష్పలత, స్వర్ణలత, అరుణలత

కేంద్ర సహాయ మంత్రి సంజయ్‌కు రాఖీ కడుతున్న రాణీరుద్రమదేవి

కార్పొరేషన్/ కమాన్‌చౌరస్తా/విద్యానగర్/ కొత్తపల్లి/తిమ్మాపూర్/మానకొండూర్/ మానకొండూర్‌రూరల్/ శంకరపట్నం/చొప్పదండి/సైదాపూర్/చిగురుమామిడి/వీణవంక/హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 19: జిల్లాలో శ్రావణ పౌర్ణమి, రక్షా బంధన్ వేడుకలను సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు వారి సోదరుల ఇండ్లకు వెళ్లి కుంకుమ బొట్టు పెట్టి, రాఖీ కట్టి, స్వీట్లు తినిపించారు. సోదరులు తమ అక్కాచెల్లెళ్లకు శక్తికొలది బహుమతులు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండల కేంద్రాల్లో ఉదయం నుంచే రాఖీ పండుగ సందడి కనిపించింది. రాఖీ దుకాణాలు, స్వీట్ షాప్స్ కిటకిటలాడాయి. నగరంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో ఆయనకు అక్కలు పుష్పలత, స్వర్ణలత, అరుణలత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. భగత్‌నగర్‌లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ సునీల్‌రావుకు ఆయన సోదరి సుధీరతో పాటు మహిళా కార్పొరేటర్లు సుధగోని మాధవీ కృష్ణగౌడ్, గుగ్లిళ్ల జయశ్రీ శ్రీనివాస్, మహిళలు రాఖీ కట్టారు. మేయర్ నగర మహిళలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మేయర్ సునీల్‌రావుకు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సుధగోని మాధవి

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు రాఖీ కడుతున్న మంత్రి సీతక్క

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు బీజేపీ నాయకురాలు రాణీరుద్రమదేవి నగరంలోని ఆయన నివాసంలో రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రి సీతక్క హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో రాఖీ కట్టారు. ఎల్ఎండీలోని క్యాంపు కార్యాలయంలో పెద్ద సంఖ్యలో మహిళా నాయకురాళ్లు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించారు.
- కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తన ఇద్దరు సోదరీమణులతో రాఖీ కట్టించుకున్నారు.
- శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామంలో వీహెచ్‌పీ మండలాధ్యక్షుడు గుడిపాటి సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు గ్రామస్తులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ధ్వజారోహణం చేసి రక్షా బంధనం ప్రతిజ్ఞ నిర్వహించారు.
- వీణవంక మండలంలో జరిగిన రాఖీ వేడుకల్లో మాజీ ఎంపీపీ రేణుక-తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ వనమాల-సాధవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లత-శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.
- హుజూరాబాద్ పట్టణంలో యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వీ అర్జున్‌కు సోదరీమణులు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు.

21న విద్యుత్ వినియోగదారుల సదస్సు

చొప్పదండి, ఆగస్టు 19: ఆర్నకొండ 33/11 కేవీ సబ్ స్టేషన్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్, డివిజనల్ ఇంజినీర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలు, విద్యుత్ పునరుద్ధరణ, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, బిల్లులు వాడకానికన్నా ఎక్కువ రావడం, సర్వీసులు రద్దు, కేటగిరీ మార్పుకు సంబంధించి ఫిర్యాదులు, దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆర్నకొండ, చొప్పదండి, గుండి, అచంపల్లి, గంగాధర సెక్షన్ల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమాజ సేవకులకు సన్మానం

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 19: పీవీ సేవా సమితి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి వేల్పుల ప్రభాకర్, కరాటే మాస్టర్ భూసారపు బాపురావును ఘనంగా సన్మానించారు. ఆర్టీసీలో ఉత్తమ సేవలందించిన వేల్పుల ప్రభాకర్‌ను సన్మానించడం అదృష్టమని క్లబ్ సభ్యులు కొనియాడారు. అలాగే పేద విద్యార్థులకు ఉచితంగా కరాటే నేర్పించడమే కాకుండా.. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించిన కరాటేమాస్టర్ బాపురావు సేవలు సమాజానికి అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్కల ఈశ్వర్ రెడ్డి, రత్నం, కౌన్సిలర్ కిషన్, తూము వెంకటరెడ్డి, బత్తుల మనోజ్, డాక్టర్ రామలింగారెడ్డి, తక్కలపల్లి మాధవరావు, బండ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

జమ్మికుంట, ఆగస్టు 19: మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో సముద్రాల రమేశ్(30) జీవితంపై విరక్తిచెంది ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ సీఐ వీ రవి తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పాత ఇసిపేట గ్రామానికి చెందిన సముద్రాల రమేశ్‌తో ఆబాదికి చెందిన రజితకు ఏడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక బాబు, పాప ఉన్నారు. రమేశ్ బతుకుదెరువు కోసం అత్తారింటికి వచ్చాడు. కిరాయి తీసుకుని భార్య, పిల్లలతో కలిసి వేరుగా ఉంటున్నాడు. ఇటీవల మద్యానికి బానిసైన రమేశ్, భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నాడు. భరించలేని భార్య రజిత, తన పుట్టింటికి వెళ్లింది. కాగా, ఆదివారం రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

పీడీని సత్కరించిన 'బండి'

దూస వీరేశంను సత్కరిస్తున్న కేంద్ర సహాయ మంత్రి సంజయ్

తిమ్మాపూర్, ఆగస్టు 19: మండలంలోని అల్గునూర్‌లో గల సీవోఈ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న దూస వీరేశం ఇటీవల తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ను కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయంలో మర్యాదపూర్వకంగా కలవగా.. వీరేశంను సత్కరించి అభినందించారు.

అధ్యాపకులు సాంకేతిక రంగంపై పట్టు సాధించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసాదరాజు

తిమ్మాపూర్, ఆగస్టు 19: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలాజికల్ సైన్సెస్ కళాశాలలో ఏఐసీటీఈ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులకు 'ఎడ్యుకేషన్ 4.0: ఫ్యూచర్ డైరెక్షన్స్ ఇన్ ఏఐ, డేటా సైన్స్' అంశంపై వారం రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రిన్సిపాల్ ప్రసాదరాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా అధ్యాపకులు సాంకేతిక రంగంపై పట్టుసాధించాలని సూచించారు. కార్యక్రమంలో అకాడమీ హెచ్‌వోడీ కిశోర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంపత్, రిసోర్స్ పర్సన్ కిశోర్‌కుమార్, అధ్యాపకులు చంద్రసేనాచారి, హరిత, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడకం భావితరాలకే ముప్పు

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 19: పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో సోమవారం డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై వాకర్స్‌కు పట్టణ సీఐ తిరుమల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. చుట్టుపక్కల ఎవరు డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలు తీసుకుంటూ కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు స్వీకరిస్తే భావితరాలే కనుమరుగయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. అనంతరం వాకర్స్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కిక్కిరిసిన బస్టాండ్

- ఒక్కరోజే 2.50 లక్షల మంది ప్రయాణికులు

బస్టాండ్‌లో బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

తెలంగాణచౌక్, ఆగస్టు19: రాఖీ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులతో జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సోమవారం కిక్కిరిసింది. హైదరాబాద్ జేబీఎస్ నుంచి వచ్చే ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా 180 బస్సులను నడిపించారు. 2.50 లక్షల మంది ప్రయాణికులు ఒక్కరోజే ప్రయాణించినట్లు అధికారులు తెలిపారు. నిజామాబాద్, వరంగల్, మంచిర్యాల, జగిత్యాల, వేములవాడ, సిరిసిల్ల రూట్లలో రద్దీ ఎక్కువగా కనిపించింది. ప్లాట్‌ఫారాల వద్ద బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూశారు. సీట్లకోసం పోటీ పడ్డారు. కొందరు ప్రయాణికులు దిగు స్థలంలోనే బస్సుల కోసం పడికాపులుకాశారు. మహిళలకు సంబంధించిన పండుగ కావడం, అందులో ఉచిత బస్సు సౌకర్యంతో ప్రయాణికుల్లో మహిళలే అధికంగా ఉన్నారు. ఆర్ఎం సుచరిత బస్టాండ్ ప్రాంగణంలోనే ఉండి పర్యవేక్షించారు. ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. రద్దీ అధికంగా ఉన్న రూట్లలో ప్రత్యేక బస్సులను నడిపించారు. ప్లాట్‌ఫారం వద్ద అదనపు సిబ్బంది నియమించి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. రద్దీతో భోజనం చేసే సమయం లేకపోవడంతో డ్రైవర్లు, కండక్టర్లు భోజన ప్యాకెట్లను అందజేశారు. డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి ప్లాట్‌ఫారం వద్ద ఉండి సిబ్బందిని సమన్వయం చేశారు.

బస్టాండ్ లో తప్పిన ప్రమాదం

గాయమవ్వడంతో ఏడుస్తున్న చిన్నారి

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు19: పట్టణంలోని బస్టాండ్‌లో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికుల కథనం ప్రకారం.. సోమవారం రాఖీ పండుగ సందర్భంగా బస్టాండ్‌లో రద్దీ ఎక్కువగా ఉండగా, ఓ డ్రైవర్ గమనించకుండా బస్సు రివర్స్ చేయడంతో రెండు బస్సుల మధ్యలో జనం ఇరుక్కుపోయారు. పలువురికి స్వల్పగాయాలయ్యాయి. వెంటనే డ్రైవర్లిద్దరూ గమనించి బస్సులను కంట్రోల్ చేయడంతో పెనుప్రమాదం తప్పింది. లేకుంటే.. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని ప్రయాణికులు తెలిపారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్‌పై ప్రయాణికులు ఆగ్రహించి బస్సు అద్దాలు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో కొందరు ప్రయాణికులు అధికారుల తీరును తప్పుపట్టారు. రద్దీ సమయాల్లోనూ బస్సు సర్వీసులు పెంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కల్వల ప్రాజెక్ట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

వీణవంకలో మాట్లాడుతున్న బీజేపీ మండలాధ్యక్షుడు ఆదిరెడ్డి, నాయకులు

వీణవంక, ఆగస్టు 19: కల్వల ప్రాజెక్ట్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని బీజేపీ మండలాధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహరాజు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కల్వల ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేపట్టాలనే డిమాండ్‌తో ఈ నెల 24న మహాధర్నా తలపెట్టామని, ఆయకట్టు రైతులు, ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నరేశ్, ప్రధానకార్యదర్శి సదానందం, నాయకులు లింగారెడ్డి, గోవిందరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్, విజయ్‌రెడ్డి, ఎల్లాగౌడ్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, అజయ్, నవీన్, హరీశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గంగాధర, ఆగస్టు 19 : ఉప్పరమల్యాల ఉజ్వల పాఠశాలలో పూర్వ విద్యార్థుల (2008-09 పదో తరగతి బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. సాయంత్రం వరకు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నగునూర్‌లో వాలీబాల్ క్రీడాకారుల ఆధ్వర్యంలో..

కరీంనగర్ రూరల్, ఆగస్టు 19: నగునూర్ గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామంలోని సీనియర్, జూనియర్ వాలీబాల్ క్రీడాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన టోర్నమెంట్‌లో అండర్ 14 బాలుర విభాగంలో జిల్లా నుంచి 18 టీమ్‌లు పాల్గొన్నాయి. బొప్పాపూర్ జట్టు ప్రథమ, గర్రెపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో పూర్వక్రీడాకారులు, జూనియర్ క్రీడాకారులకు మార్గదర్శనంగా నిలిచారు.

గంగాధర: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

17 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలి

సుడా చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కార్పొరేషన్, ఆగస్టు 19: సుడా పరిధిలోని గ్రామాల్లో పని చేసే ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ అందించాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) నాయకులు సోమవారం సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. జీవో 53 ప్రకారం కార్పొరేషన్ నుంచి ఎనిమిది కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల్లో పనిచేసే ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 17 శాతం ఇవ్వాలన్నారు. ఇది ఇతర జిల్లాల్లో గతేడాది నుంచే అమవుతున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముస్కు తిరుపతిరెడ్డి, మర్రి జైపాల్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జమీల్, నాయకులు అన్నాడి మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మనోహర్ రెడ్డి, పరశురాములు, మల్లారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, ఆగస్టు 19: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సత్వరమే అమలు చేయాలని తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మహ్మద్ యూసుఫ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నగరంలోని ముకరంపురలో గల ఆ సంఘం జిల్లా కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులకు అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేస్తూ, ఓల్డ్ పెన్షన్ విధానాన్ని మాత్రమే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రారంభమైన వేతనంలో యాభై శాతం మాత్రమే పెన్షన్‌గా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నదని, దీనిని అంగీకరించేందుకు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సిద్ధంగా లేరని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ గడువు సమీపిస్తున్నా ఇప్పటివరకు గత ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీ నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికలకు ముందు విశ్రాంత ఉద్యోగుల సమస్యలన్నీ తీర్చుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

భాషలకు మూలం సంస్కృతం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 19 : ప్రపంచవ్యాప్త భాషలకు మూలం సంస్కృతమని కరీంనగర్ వేద పాఠశాల ప్రధానాచార్యుడు వరప్రసాద్ ఆచార్య పేర్కొన్నారు. తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సంయుక్తంగా వేద భవనంలో నిర్వహించిన 'ప్రపంచ సంస్కృత దినోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, దేవుళ్లు మాట్లాడే భాషగా సంస్కృతం పేరొందిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం, లీడ్ ఇండియా